


# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 19 అక్టోబర్ 2023 పేజీలు: 8


## ఎన్నిక నియమాలు అన్ని రాజకీయ పార్టీలు తప్పక పాటించాలి



**తుంగతుర్తి, అక్టోబర్18(మనం న్యూస్):** రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల నియమావళిని తప్పకుండా పాటించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం మడల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈమేరకు కుల మత ప్రాంత వర్గ విభేదాలు రెచ్చగొట్టే విధంగా ఓటర్లను మద్యం నగదు కానుకల పంపిణీ ద్వారా ప్రలోభాలకు గురి చేయవద్దని సూచించారు. ప్రచార సమయంలో ర్యాలీలు బహిరంఘ సభల కోసం సంబంధిత అధికారుల అనుమతులు పొందాలన్నారు. అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ వాహనాలను ఎన్నికల సంబంధిత ఎలాంటి కార్యక్రమాలకు వినియోగించరాదన్నారు. ఈసమావేశంలో డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ సెంటర్ గురించి ఈవీఎంల రాండమైజేషన్ గురించి వివరాలు తెలియచేసి ప్రతినిధుల అందరి సమక్షంలో గోదాం తుంగతుర్తి పరిశీలన చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో తహసిల్దార్ యాదగిరెడ్డి, డిప్యూటి తహసిల్దార్ హరిచంద్రప్రసాద్, మండల పరిధిలోని వివిధ పార్టీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ బ్యాంకింగ్ లావాదేవిలపై ఇంటిలిజెన్స్ డేగ కన్ను: కలెక్టర్





**సూర్యాపేట అక్టోబర్ 18 మనం ప్రతినిధి:** బ్యాంకు లావాదేవిలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలోని విడియో కాన్ఫిరెన్స్ హాలులో జిల్లా ఇంటిలిజెన్స్ కమిటీ సమావేశంలో ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... డిజిటల్ బ్యాంకింగ్ లావాదేవిలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీకి తెలిపారు. లావాదేవిల పరిశీలనకై ఎస్‌బిఐ, కెనెరా, యూనియన్, ఎపిజివిబి వంటి బ్యాంకులకు సంబంధించిన సిబ్బందితో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అధిక మొత్తంలో డబ్బును డిపాజిట్ చేయడం, ఇతర బ్యాంకుల నుండి విత్‌డ్రా చేయడం వంటివి చేపడితే వెంటనే **మిగతా 2లో...**

# కృష్ణపట్టిపై నిఘా కట్టుదిట్టం:ఎస్పీ





**చింతలపాలెం మండలం అక్టోబర్ 18 (మనం న్యూస్):** చెక్ పోస్టల తనిఖీలలో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్ గారు చింతలపాలెం మండలం పరిధిలోగల దొండపాడు, బుగ్గమాదారం బల్లకట్టు, పులిచింతల ప్రాజెక్టు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అంతర్రాష సరిహద్దు ఇంటిగ్రేటెడ్ పోలీస్ చెక్ పోస్ట లను తనిఖీ చేయడం జరిగినది. సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ దృష్ట సూర్యాపేట జిల్లాతో అంతరాష్ట్ర సరిహద్దు కలిగిన కృష్ణపట్టి కృష్ణానది తీరం వెంట అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ లను ఆరు ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సరిహద్దు రాష్ట్రం నుండి జిల్లాలోకి ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశాం అన్నారు. పోలీసు, రెవెన్యూ, ఫారెస్ట్, ఎక్సైజ్, జిఎస్టి, ఐటి శాఖ సిబ్బందితో చెక్ పోస్ట్ నిర్వహిస్తున్నామని, 24 గంటలు సిబ్బంది నిగాలో ఉన్నారని ఎలాంటి అక్రమ నగదు, మధ్యము, విలువైన ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు సరిహద్దు దాటి జిల్లాలోకి రాకుండా పహారా నిర్వహిస్తూ పనిచేస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పని చేయాలని ఆదేశించారు. సరిహద్దు ప్రాంత అధికారులతో సమన్వయం చేసుకుని సమాచారాన్ని సేకరిస్తూ ప్రణాళిక ప్రకారం పని చేస్తున్నామని అన్నారు. ఎస్పీ గారి వెంట డిఎస్పి ప్రకాష్, కోదాడ రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి, చింతలపాలెం ఎస్ఐ సైదిరెడ్డి ఉన్నారు.



## ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పక పాటించాలి

- చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన జిల్లా యస్.పి కె.అపూర్వ రావు

**2లో**

# కేసీఆర్ పాలనలో అన్నివర్గాల ప్రజలు మోసపోయారు

- వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- ఎంపీ ఉత్తమ్ సమక్షంలో భారీ చేరికలు



మాట్లాడుతున్న ఎంపీ ఉత్తమ్



కాంగ్రెస్‌లో చేరుతున్న దశ్యం

**హుజూర్‌నగర్/మేళ్ళచెర్వు/మఠంపల్లి,అక్టోబర్18,మనంన్యూస్:** ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పుతారని తెలంగాణలో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వస్తుందని నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని హుజూర్‌నగర్, మేళ్ళచెర్వు, మఠంపల్లి మండలాల పరిధిలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు, **మిగతా 2లో...**

# ఎన్నికల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ వి.కర్ణన్



**చింతపల్లి అక్టోబర్ 18 (మనం న్యూస్):** ఎన్నికల నిర్వహణతో పాటు కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో అధికారులు సమర్ధవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని నల్లగొండ జిల్లా కలెక్టర్ వి. కర్ణన్ పేర్కొన్నారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గోడకొండ్ల రిజర్వాయర్ చెక్ పోస్ట్ సమీపంలో మంగళవారం సంబంధిత శాఖ అధికారులకు సూచనలు నిర్వహించారు. రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే అక్రమంగా తరలించే డబ్బు, మధ్యమును పూర్తిగా అరికట్టే అవకాశం ఉంటుందన్నారు. సమస్యాత్మకంగా ఉన్న గ్రామాలలో రెవెన్యూ శాఖ పోలీసులతో నిఘా పెంచి సమర్ధవంతంగా పనిచేయాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో వాహనదారులందరూ 50 వేల కంటే ఎక్కువగా డబ్బులు తరలిస్తే సంబంధించిన ఆధార పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, చింతపల్లి తాసిల్దార్ ఎండి. శంషుద్దీన్, ఎంపీడీవో రాజు పి ఆర్ ఏ ఈ జీవన్ సింగ్, ఆర్ ఐ యాదయ్య, చింతపల్లి ఏఎస్ఐ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు 20వ తేదీ నుండి ప్రారంభించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు

**6లో**

## యాదగిరిగుట్టలో బీఆర్ఎస్ పార్టీకి జలక్

**6లో**

# బ్యాంకులు ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటించాలి

- జిల్లా కలెక్టర్ జండగే హనుమంతు కొండిబా



**భువనగిరి, అక్టోబర్ 18 (మనం న్యూస్):** బ్యాంకులు ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటించాలని, అనుమానాస్పద ఖాతాల వివరాలు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు జెండగే హమమంతు కొండిబా బ్యాంకు ప్రతినిధులకు సూచించారు. బుధవారం నాడు ఆయన కాన్ఫరెన్స్ హాలులో బ్యాంకర్లతో సమావేశమై ఎన్నికల నేపథ్యంలో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ పాటించాలని, ఎటిఎంలలో క్యాష్ రవాణా కోసం ఇ.ఎస్.ఎం.ఎస్. ఆన్లైన్ పోర్టల్లో లాగిన్ తప్పనిసరిగా అవ్వాలని, వెంట ధృవీకరణ పత్ర ఉండాలని సూచించారు. అసాధారణమైన, అనుమానాస్పద ఖాతాల లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఈనెల 9 నుండి ఒక లక్ష పైన జరిగిన లావాదేవీలపై రిపోర్టు ఇవ్వాలని, పది లక్షల పైన లావాదేవీల పట్ల ఐ.టి నోడల్ అధికారికి పంపించడం జరుగుతుందని, ఒక అకౌంట్ నుండి అనేక అకౌంట్లకు డబ్బు ట్రాన్సాక్షన్స్ పై కూడా రిపోర్టు అందించాలని, ఎన్నికలలో ప్రభావితం చేసేలా ఆన్లైన్ బ్యాంక్ సేవలను పార్టీలు, అభ్యర్థులు ఉపయోగించు కోకూడదనే దీని ఉద్దేశ్యమని అన్నారు. అభ్యర్థి నామినేషన్ **మిగతా 2లో...**

c
m
y
k

2 మనం
Follow : @Manam news
గురువారం నల్లగొండ 19 /10 / 2023
www.manamnews.com
epaper.manamnews.com
నల్లగొండ

# కాంగ్రెస్ హయంలోనే అన్ని వర్గాలు అభివృద్ధి:పటేల్

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 18 మనం న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే పేదలందరికి ఉపాధి, ఇండ్లు కాలువల ద్వారా వ్యవసాయానికి ప్రాజెక్టుల ద్వారా నీరు లభించాయని, బిఆర్ఎస్ పాలనలో అవినీతి కుంభకోణంలో మునిగిపోయి ఉందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. బుధవారం చివ్వెంల మండల పరిధిలోని దురాజ్‌పల్లికి చెందిన పలు పార్టీల కార్యకర్తలు 150 మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ......ఇక్కడే పుట్టి పెరిగిన నాకు ఇక్కడి సమస్యలపై అవగాహన ఉన్నదని, మీ ప్రాంత బిడ్డనైన నాకు సూర్యాపేట ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గం నుండి మన ప్రాంతాన్ని పాలిస్తున్న నాయకులకు ఇక్కడి ప్రజలు బైబై చెప్పాలని అన్నారు. సంక్షేమం వైపు కాంగ్రెస్ ఉందని, మంత్రి జగదీష్‌రెడ్డి అనుచరులు, బిఆర్ఎస్ నాయకులకు మాత్రమే అందుతున్నాయని అన్నారు. రెండు ఎకరాలు ఉన్న మంత్రికి నేడు 5వేల కోట్లు ఎలా వచ్చాయని ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రజల సోమ్మును దోచుకున్న మంత్రి ఓట్ల కోసం అడిగేందుకు సిగ్గుండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడ సభలో సోనియాగాంధీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి పేద ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గోదాల రంగారెడ్డి, పెద్దిరెడ్డి రాజా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

## కేసీఆర్ పాలనలో అన్నివర్గాల ప్రజలు మోసపోయారు

(మొదటి పేజి తరువాయి)

ఎంపీటీసీలు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు వారి అనుచరులతో కలిసి బుధవారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికి కండువాలు కప్పిన అనంతరం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని సీఎం కేసీఆర్ అబద్ధపు ఆచరణ కానీ హామీలను ప్రజలు నమ్మరన్నారు.హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తన అనుచరులతో భూకబ్జాలకు, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. సొంత పార్టీ ప్రజాప్రతినిధులే సైదిరెడ్డి అవినీతిని విబేధిస్తూ అన్ని మండలాల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ సాధిస్తుందన్నారు. హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకలు ఐల వెంక న్నగౌడ్, పశ్య వెంకట్‌రెడ్డి, పులిచింతల వెంకట్‌రెడ్డి, కుందారపు చంద్ర, జక్కుల శంభయ్య, ఐల సత్యనారాయణ, అంజయ్య, కాశయ్య, రాతికింది ధనమ్మ, వీరస్వామి, మల్లేష్, నర్సింహారెడ్డి, ప్రవీణ్‌కుమార్‌లు, మేళ్ళచెర్వు మండలం నుండి బేత రామిరెడ్డి వారి అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మఠంపల్లి మండలం పెద్దవీడు సర్పంచ్ సయ్యద్ బీబీ కుతూబ్ వారి అనుచరులతో కలిసి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సాముల శివారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, కాంగ్రెస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావన్‌కుమార్, కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి, రాజానాయక్, నాయకులు జక్కుల మల్లయ్య, యడవెల్లి వీరాబాబు, కోలపూడి యోహాన్, ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి, బంటు సైదులు, ఎస్‌కే. సైదా, ఉద్దండు, ఫరీద్, మేళ్ళచెర్వు జెడ్పీటీసీ శాగంరెడ్డి పద్మాగోవింద్‌రెడ్డి, ఓబీసీ చైర్మన్ రామచంద్రయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, వర్కిగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వెంకటరామపురం యువజన సంఘం నాయకులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## డిజిటల్ బ్యాంకింగ్ లావాదేవిలపై ఇంటిలిజెన్స్ డేగ కన్ను: కలెక్టర్

(మొదటి పేజి తరువాయి)

ఇంటిలిజెన్స్‌కు తెలియజేయాలని, ఇన్‌కాంట్యాక్స్ అధికారులు అనుమానం ఉన్న ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలను నిర్వహించాలని జిల్లాలో ఏడు ఇంటర్‌పోస్టులు, చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీస్, రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు 24 గం. విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లు ఏలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రశాంతమైన వాతవరణంలో ఎన్నికలు జరిగేలా అధికారులు చూడాలన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు గల నాలుగు నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... స్ట్రాంగ్ రూమ్ పరిసరాల చూట్టు సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాకుండా కౌంటింగ్ నిర్వాహణకు విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది, ఏజెంట్లకు ప్రవేశం, భారి కేడ్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్‌లు సిహెచ్ ప్రియాంక, వెంకట్‌రెడ్డి, అధనపు ఎస్పీ నాగేశ్వర్రావు, డిసిఓ శ్రీధర్, సిటిఓ యాదగిరి, డిఎఫ్ఓ సతీష్‌కూమార్, డీఎస్పీ నాగభూషణం, సివిల్ సప్లై డిఎం రాంపతి నాయక్, ఆర్‌డీఓ వీర బ్రహ్మాచారి, ఎమ్మార్వో శ్యాం సుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## దామోదర్‌రెడ్డికి టికెట్‌ను వెంటనే ప్రకటించాలి

**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్18(మనం న్యూస్):** సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి వెంటనే టికెట్‌ను ప్రకటించాలని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచార్యులు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పార్టీకి నిబద్ధతతో గత 40సంవ్సరాల నుండి 5పర్యాయలు శాసనసభ్యులుగా గెలిచి మరియు ఇండిపెండెంట్ అభ్యర్ధిగా గెలిచిన కూడా ఇతర పార్టీల వారు ఆహ్వానించిన వెళ్లకుండా 1984, 1994 పార్టీ తరుపున ఒకే ఒక్క శాసనసభ్యులుగా ఎన్నికైన వ్యక్తన్నారు. దామోదర్‌రెడ్డికి టికెట్‌ను ప్రకటించాలని కోరారు.

## బ్యాంకులు ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటించాలి

(మొదటి పేజి తరువాయి)

వేశాక కొత్త అకౌంట్ ఓపెన్ చేయవలసి ఉంటుందని, అందుకోసం సకాలంలో సరైన చెక్ బుక్స్ ఇచ్చేలా ఏర్పాటు చేసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి బ్యాంకర్లకు సరైన అవగాహన కలిగించాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తన నియమావళి, నిబంధనల ప్రకారము ఎవరు కూడా 50 వేల రూపాయల కన్నా ఎక్కువ నగదును తమ వద్ద ఉంచుకొని ప్రయాణం చేయరాదని, జిల్లాలో పోలీసు ఎఫ్.ఎస్.టి. బృందాలు తనిఖీలలో స్వాధీనం చేసుకున్న రూ. 50 వేలకు మించి నగదు, ఇతర వస్తువులను పరిశీలించి విడుదల చేసేందుకు జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తములో నగదు తెసుకెళ్లవద్దని, అలా దొరికిన నగదును సీజ్ చేసి డిపాజిట్ చేయడం జరుగుతుందని, సరైన ఆధారాలు చూపితే తిరిగి ఇవ్వడం జరుగుతుందని, అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, వివాహం ఇతర అవసరాలకు తీసుకెళ్ళేవాళ్ళు సరైన పత్రాలతో నగదును తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి రామకృష్ణ, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సూపరిండెంట్ నాగేశ్వరా చారి, తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండుగను మరింత సంబరంగా మార్చేందుకు జీ తెలుగులో




**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 18 మనం న్యూస్:** ఈ దసరా పండుగను మరింత సంబరంగా జరుపుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు అభిమానించే జీ తెలుగు చానెల్ సిద్ధమైనట్లు బుధవారం ఒక ప్రకటనలోతెలిపింది. ఈ నెల 22 ఆదివారం సాయంత్రం 6గం. దసరా కలిసుందాంరా.. అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రేక్షకుల ముందుకు వస్తుందని పేర్కొన్నారు. ప్రముఖ నటినటులతో సంప్రదాయం, సంస్కృతి ఉట్టిపడేలా ఈ పండుగ వీక్షకుల హృదయాలను హత్తుకునే క్షణాలు, మైమరిపించే వినోదం నిండే విధంగా కార్యక్రమం జరుగనుందని తెలిపారు. వెండి తెర, బుల్లితెర ప్రముఖ నటీనటులంతా ఒకే చోట చేరి జరుపుకోనున్న ఈ ఉత్సవం విజయానికి ప్రతీక అయిన విజయదశమి మరింత ప్రత్యేకంగా మారుస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి వెండితెర నటీనటులు జయప్రద, రాశి, సంఘవి, ప్రేమ, యమున, ఆమని, ముఖ్యఅతిథిగా మాస్ మహారాజ రవితేజ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రేక్షకులంతా చూసి ఆదరించాలని కోరారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పక పాటించాలి

- ఎన్నికల నేపథ్యంలో ముమ్మర వాహన తనిఖీలు
- అడవిదేవుల పల్లి టెయిల్ పాండ్ వద్ద ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన జిల్లా యస్.పి కె.అపూర్వ రావు



**అడవిదేవులపల్లి, అక్టోబర్ 18, (మనం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనల ప్రకారం జిల్లా పోలీస్ యంత్రాంగం ముమ్మర వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా యస్.పి కె.అపూర్వ రావు తెలిపారు. ఈ క్రమంలో బుధవారం నాడు నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి సమీపంలో గల టెయిల్ పాండ్ వద్ద ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను ఆమె సందర్శించి పరిశీలించినారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పక పాటించి జిల్లాలో వాహన తనిఖీలు కట్టుదిట్టంగా అమలు చేస్తూన్నామని, నగదు, మద్యంపై అక్రమ రవాణా,ఉచిత పంపిణీలు లాంటి వాటిపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. ఎవరైనా ఎలక్షన్ నిబంధనలకు విరుద్ధంగా రూ. 50 వేల కంటే ఎక్కువ నగదు ప్రజలు తీసుకెళ్ల వద్దని సూచించారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ జరుగుతుందని, కావున ఎవరూ ఓటర్లను ప్రలోభపెట్టే మద్యం, నగదు మరియు మాదక ద్రవ్యాలు లాంటి అక్రమ రవాణా చేయకూడని అన్నారు. ఎవరైనా అలాంటి చర్యలకు పట్టుబడితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. చెక్ పోస్ట్ సిబ్బంది వాహనాల తనిఖీ పకడ్బందీగా నిర్వహించాలని అప్రమత్తగా వ్యవహరించాలని కోరినారు.ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆమె అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి,రూరల్ సిఐసత్యనారాయణ, అడవిదేవులపల్లి యస్.ఐ హరిబాబు మరియు సిబ్బంది ఉన్నారు.

## నూతన బహుజన సమాజ్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన వట్టె జానయ్య



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జానయ్య

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 18 మనం న్యూస్:** సూర్యాపేట నియోజకవర్గంలోని చివ్వెంల మండల పరిధిలోని బీబీ గూడెం గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ నూతన కార్యాయాలన్ని బుధవారం బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలోని ప్రతి మండలం కీలమైందని, పార్టీ క్షేత్ర స్థాయిలో ప్రజలకు చేరువగా ఉండేందుకు ఈ కార్యాలయాలు వినియోగంలో ఉంటాయని పేర్కొన్నారు. తర్వలో జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిఎస్పీ విజయఢంకాను మోగించడం తథ్యమని జోస్యం చెప్పారు. అనంతరం పిల్లల మర్రి ఆరెగూడెం గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు 200 మందిని బిఎస్పీ కండువ క ప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సుంకరబోయిన రాజు, సురేష్ యాదవ్, చాంద్ పాషా, శ్రీశైలం, జానయ్య, రాగం సైదులు, నాగయ్య, మధు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# అవమానాలు భరించలేకే రాజీనామా

- కౌడిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కేవిఎల్ఎన్ ప్రసాద్



**కోదాడ,అక్టోబర్ 18మనం న్యూస్:**బిఆర్ఎస్ పార్టీలో ద్వితీయ శ్రేణి నాయకులకు గౌరవం లేదని స్థానిక శాసనసభ్యులు ఒంటెద్దు పోకడతో అనేక అవమానాలు భరించామని..గత తొమ్మిది సంవత్సరాలుగా భారత్ రాష్ట్ర సమితి పార్టీ అభివృద్ధికి సొంత ఖర్చులతో అనేక కార్యక్రమాలు నిర్వహించి అవమానాల పాలు కావడంతో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు భారత రాష్ట్ర సమితి కోదాడ నియోజకవర్గ బీసీ నాయకులు,కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కెవిఎల్ఎన్ ప్రసాద్ తెలిపారు. బుధవారం కోదాడ పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండి తన రాజకీయ ప్రస్థానం మొదలైనప్పటికీ నాటి తెలుగుదేశం పార్టీలో రాష్ట్రస్థాయి బీసీ నాయకుడిగా ఎన్నో సేవలందించి ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాడు పార్టీకి సేవలు అందించినట్లు తెలిపారు.మంత్రి జగదీశ్వర్ రెడ్డి సమక్షంలో అధిష్టానం హామీ మేరకు టిఆర్ఎస్ పార్టీలో చేరిన నాటి నుండి నేటి వరకు పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర కౌన్సిలర్ల సంఘం పెట్టి వివిధ పార్టీల కౌన్సిలర్లు అందరినీ బిఆర్ఎస్ పార్టీలో చేర్పించానని,ఉమ్మడి నల్లగొండ జిల్లా ఖమ్మం జిల్లాలో గీత కార్మికులకు గీత కార్మిక లైసెన్సులను ఇప్పిచ్చి వారిని టిఆర్ఎస్ పార్టీకి ఆకర్షితులయ్యేటట్టు చేశానని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ సొంత ఖర్చులతో పార్టీ అభివృద్ధికి పాటుపడిన పార్టీ గుర్తించకపోవడం బాధాకరమన్నారు. కోదాడ నియోజకవర్గంలో బిసి ఎమ్మెల్యేగా ఉండి బీసీ నాయకులకు కనీస గౌరవం లభించకపోవడం దురదృష్టకరమని అన్నారు.గత వారంలో స్థానిక ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి నా నివాసానికి వచ్చి కాంగ్రెస్‌లో జాయిన్ కావాల్సిందిగా ఆహ్వానిం చినందున రెండు మూడు రోజుల్లో కొందరు ప్రజాప్రతినిధులు కుల సంఘ నాయకులు, తన అనుచరులు సుమారు 600 నుంచి 700 మందికాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు.తన రాజీనామా పత్రాన్ని జిల్లా ఇంచార్జ్ తక్కెళ్ళపల్లి రవీందర్రావు,జిల్లా అధ్యక్షులు బడుగు లింగ యాదవ్,విద్యుత్తు శాఖ మాత్యులు జగదీశ్వర్ రెడ్డిలకు తన రాజీనామా పత్రాన్ని పంపినట్లు తెలిపారు. కేవిఎల్ఎన్ పార్టీని వీడడం వలన బిఆర్ఎస్ పార్టీకి భారీ నష్టం జరుగుతాదని పలువురు వారి యొక్క ఆవేదనను వెల్లబుచ్చారు.

## బీఆర్ఎస్ పార్టీని మళ్ళీ గెలిపించుకోవాలి



పార్టీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

- రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన వారందరికి ఇండ్లు ఇప్పిస్తా
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**హుజూర్‌నగర్,అక్టోబర్18,మనంన్యూస్:** రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధిత నిరుపేదలందరికి ఇండ్లు ఇప్పిస్తానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి భరోసా ఇచ్చారు. పట్టణంలోని 24వ వార్డు చింతలబజార్‌లో బుధవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పర్యటించి ఇండ్లు కోల్పోయిన బాధితులతో మాట్లాడారు. తెలంగాణలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఇండ్లు కోల్పోయిన ప్రతిఒక్కరికి ఇండ్లు ఇప్పించే బాధ్యత నాదే అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతిఇంటికి అందుతున్నాయని, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు పట్టించుకోవద్దని బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, తండు సాయిరాం, సోమగాని ప్రదీప్, జక్కుల శంభయ్య, గోపినాథ్‌రెడ్డి, వీరారెడ్డి, రవీందర్‌రెడ్డి, నరేష్, నర్సింహరావు, చంటి, నరేందర్‌లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు... ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో హుజూర్‌నగర్, మేళ్ళచెర్వు, గరిడేపల్లి, నేరేడుచర్లకు చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారందరికి పార్టీ కండువ కప్పిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే నని పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా చెక్ పోస్ట్ పరిశీలించిన అదనపు ఎస్పీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎఎస్పీ

**తిరుమలగిరి, అక్టోబర్18(మనం న్యూస్):** ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తిరుమలగిరి పోలీస్‌స్టేషన్ పరిధి తిరుమలగిరి పాత గ్రామ సరిహద్దులో ఏర్పాటు చేసిన సూర్యాపేట -జనగామ, యాదాద్రి-మహబూబాదు జిల్లాల అంతర్ జిల్లాల సరిహద్దుల చెక్ పోస్టులను జిల్లా ఎఎస్పీ నాగేశ్వర్‌రావు బుధవారం సందర్శించారు. వాహనాల తనిఖీలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్ పోస్టు నందు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని తనిఖీ సందర్భంగా దొరికిన మద్యం డబ్బులను స్వాధీనం చేసుకోని వివరాలను రికార్డులో నమోదు చేయాలని చెప్పారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటికల్ టీమ్ సిబ్బందితో ఇతర అధికారులతో సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఆకస్మిక తనిఖీలు చేస్తు అక్రమంగా మద్యం మరకద్రవ్యాలు రవాణా జరగకుండా చూడాలని ఆదేశించారు. ఆయన వెంట నియోజకవర్గ ఎన్నికల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మీదేవి అలంకరణలో అమ్మవారు



**హుజూర్‌నగర్,అక్టోబర్18, మనంన్యూస్:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని కనకదుర్గ దేవాలంయలో బుధవారం అమ్మవారిని శ్రీ మహాలక్ష్మీదేవి గా అలంకరించి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు నరగిరినాథుని రంగబట్టా చార్యలు ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో ఆలయ కమిటీ అధ్యక్షులు బాచిమంచి కొండయ్య-అనంతలక్ష్మి దంపతులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. సరస్వతి దేవాలయంలో... పట్టణంలోని టీచర్స్ కాలనీలో వేంచేసి ఉన్న జ్ఞానసరస్వతి దేవాలయంలో అమ్మవారిని శ్రీ మహాలక్ష్మీదేవి గా అలంకరించి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొట్టుముత్తు సోమలక్ష్మి దయనంద్, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రోత్సవాలు



**నాగారం, అక్టోబర్18(మనం న్యూస్):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమ చేపట్టటం తమ అదృష్టంగా బావిస్తున్నామని దాతలు నోముల కొమురెల్లి-రేణుక, కుమారస్వామి-పద్మ దంపతులు అన్నారు. బుధవారం దేవిశరన్నరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని తృతీయ వారికోత్సవ సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కనకదుర్గా మాత విగ్రహాలవద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 500మంది భక్తులకు అన్నదానం చేపట్టారు. ఈకార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ వైస్ ఛైర్మన్ యారాల రాంరెడ్డి, చిత్తలూరి యాదగిరి, బండగొర్ల ఎల్లయ్య, బోయిని లింగమల్లు, ఈరేటి అంజయ్య, బొమ్మగాని నాగయ్య, ఎల్లయ్య, శ్రీను, సోమన్న, ఆయా గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహం కాలేదనే మనస్థాపంతో వ్యక్తి మృతి



**పెన్‌పహాడ్ అక్టోబర్ 18 మనం న్యూస్:** 53 సంవత్సరాలు దాటిన వివాహం కావడంలేదనే మనస్థాపంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని లింగాల గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తడకమళ్ల మధుకూమార్‌కు 53 సంవత్సరాలు దాటిన పెళ్లి కాలేదని బెంగతో తన సొంత పెద్దన్న యాదగిరి లక్ష్మి నర్సింహతో మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న అనంతరం తను ఉంటున్న ఇంట్లో పై కప్పులో ఉన్న ఇనుప రాడ్డుకు తాడుతో ఉరి వేసుకుని మృతి చెందాడు. మృతుడు తన చావుకు ఎవరు కారణం కాదని, జీవితం మీద విరక్తితోనే చనిపోతున్నానని సూసైడ్ నోట్ రాసి చనిపోయాడు. ఈ ఘటనపై సోదరుడి పిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్సై వెంకటరత్నం తెలిపారు.

## కోడె దూడల పంపిణి



దూడలను పంపిణి చేస్తున్న దృశ్యం

**తిరుమలగిరి అక్టోబర్ 18 మనం న్యూస్:** మండల పరిధిలోని వెలిశాల అడ్డ రోడ్డులో పది మంది రైతులకు రెండు కోడెదూడల చోప్పున జై బంజార గోశాల ఆధ్వర్యంలో రాష్ట్ర గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా బుధవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... దేశానికి రాష్ట్రానికి రైతు వెన్నుముఖ లాంటివాడని, వ్యావసాయ రంగంలో ఆదుకోవడం, బరోసా కలిపించడం రైతులకు పశు సంపదను అందించడానికి కోడె దూడలను అందిస్తున్నట్లు తెలిపారు. గోవుల పెంపకంతో పేడ మూత్రం ద్వారా సేంద్రియ పద్దతిలో రైతులు పంటలు పండించుకుని అధిక దిగుబడిని పొందవచ్చునని, పెట్టిసైడ్స్ వాడటం వల్ల భూసారం దెబ్బతిని రానున్న తరాలకు విషపూరిత నేలను అందించనవారమవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ దుర్గం రోజా, సర్పంచ్ వీరయ్య, వార్డు మెంబర్, గోశాల ప్రతినిధులు దేవేందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిఆర్ఎస్



మాట్లాడుతున్న నాయకులు

**సూర్యాపేట టౌన్ అక్టోబర్18 మనం న్యూస్:** రాష్ట్రంలో ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిఆర్ఎస్ పార్టీని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని విగ్నేశ్వర ఫంక్షన్ హాలులో శిక్షణ తరగతులలో భాగంగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ప్రపంచంలో దోపిడి, పీడన, వివక్షత, అణిచివేత ఉన్నంత కాలం కమ్యూనిజం అజెయంగా నిలుస్తుందన్నారు. దేశ భవిష్యత్‌ను మార్చేది సోషలిజమేనని అదే అంతిమ పరిష్కారమన్నారు. సిఎం కేసిఆర్ పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు ఇచ్చిన హామిలను నేరవేర్చలేకపోయారని, కానీ ఇప్పుడు ఎన్నికల రానున్న తరుణంలో మరోక సారి కొత్త హామిలను ఇస్తు ప్రజలను మోసం చేస్తున్నారని, దీనిని ప్రజలంతా గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మల్లు నాగార్జునరెడ్డి, మట్టిపెల్లి సైదులు, కోటగోపి, యాదగిరి, వెంకటేశ్వర్లు, శేఖర్‌రావు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడు పిడమర్తి రవికి తుంగతుర్తి కాంగ్రెస్ టికెట్‌ను కేటాయించాలి



**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్18(మనం న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుడు ఉస్మానియా యూనివర్సిటి ఓయూ జేఏసీ ఫౌండర్ ఛైర్మన్ డాక్టర్ పిడమర్తి రవికి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం తుంగతుర్తి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించాలని మాదగ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మీసాల మహేష్ బుధవారం తెలిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలోని ప్రజానీకం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పిడమర్తి రవిని ప్రకటిస్తే గెలిపించుకునేందుకు ప్రజలంతా సిద్దంగాఉన్నారని తెలంగాణ ఉద్యమకారుడిగా ఓయూ జేఏసీ ఫౌండర్ ఛైర్మన్‌గా తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించిన ఉద్యమకారుడికి కాంగ్రెస్ పార్టీ అదిష్ఠానాన్ని టికెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. తుంగతుర్తి నియోజకర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ధూళిపాల శ్రీనివాస్



**నియామక పత్రం అందకుంటున్న శ్రీనివాస**

**హుజూర్‌నగర్,అక్టోబర్18,మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఫట్టణ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావును నియమిస్తూ రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షులు కొండా దేవయ్య ఉత్తర్వులు జారీ చేసి బుధవారం హైదరాబాద్‌లో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధూళిపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ... తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి సంఘ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, కొట్టు శేఖర్, మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తండ తండాకు బీజేపీ ప్రచారం



**త్రిపురారం అక్టోబర్ 18 మనం న్యూస్:** నాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం ఈరోజు భారతీయ జనతా పార్టీ మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు గిరిజనులకు ఆదివాసులకు ప్రత్యేక స్థానం గడపగడపకు నరేంద్ర మోడీ సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ త్రిపురారం మండలం బొర్రాయిపాలెం, బుడ్డితండా, రాజేంద్రనగర్‌లో పథకాల గురించి వివరిస్తూన్నా నాగార్జునసాగర్ నియోజకవర్గం కాంటెస్ట్‌ఎమ్మెల్యే డాక్టర్ రవికుమార్ నాయక్‌లి శక్తి కేంద్రం ఇంచార్జ్ ఎర్రబోయిన శీను, త్రిపురారం మండల ప్రధాన కార్యదర్శి మేదరి సైదులు,వల్లపు రవి,బొడ్డు రాజు, ధనావత్ జాను,రవి, నగేష్, రమావతత్ లచ్చు, రమావత్ చిన్న, పార్టీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇండ్లు ఇస్తానన్న హామీ ఏమైంది

- పేదలను మోసం చేసిన ఎమ్మెల్యే సైదిరెడ్డికి గుణపాఠం తప్పదు
- తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, కాంగ్రెస్ నాయకుడు యడ్ల విజయ్

**హుజూర్‌నగర్, అక్టోబర్18,మనంన్యూస్:** హుజూర్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 24వ వార్డు ఇంఛార్జ్ తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు యడ్ల విజయ్ బీఆర్ఎస్ పార్టీని వీడి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో మున్సిపల్ ఛైర్మన్ గెల్లి అర్చనరవి కౌన్సిలర్స్‌తో కలిసి కాంగ్రెస్ లో చేరిన విషయం తెలిసిందే.. బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... 24వ వార్డు పరిధిలోని హైవే, రింగ్ రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన నిరుపేదలకు ఇండ్లు ఇస్తానన్న హామీ ఇచ్చిన ఎమ్మెల్యే సైదిరెడ్డి వారిని మోసం చేశారని విమర్శించారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి నమ్మకంతో ఆయనను నమ్ముకున్న ప్రజాప్రతినిధులను, నాయకులను మోసం చేశారని, సైయూత్ పేరుతో అనేక మంది యువతను తన వెంట తిప్పుకుని పరిశ్రమలు స్థాపించి ఉద్యోగాలు ఇప్పిస్తానని వారిని కూడా మోసం చేశారన్నారు. మీ హాయంలో చేసిన అవినీతి అక్రమాలు ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## త్రిపురారం మండలం గోపగాని విజయభాస్కర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



**త్రిపురారం అక్టోబర్ 18 మనం న్యూస్:** బాబు సాయి పేట PACS ఛైర్మన్ గోపగాని విజయ భాస్కర్ BRS పార్టికి రాజీనామా చేసి ఈరోజు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి మరియు జై వీర్ రెడ్డి సమక్షంలో సాగర్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

## సత్యనారాయణపురంలో వైద్య శిబిరం



**త్రిపురారం అక్టోబర్ 18 మనం న్యూస్:** త్రిపురారం మండలం సత్యనారాయణ పురం గ్రామంలో పార్ బాయిల్డ్ రైస్ మిల్లులో పని చేస్తున్న హామలి వర్కర్స్ కు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసిన త్రిపురారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్, శంకర్ నాయక్, మాట్లాడుతూ ఇప్పుడు వైరస్ జ్వరాలు కారణంగా ప్రతి ఒక్కరు టెస్టులు గ్రామ ప్రజలకి తెలియజేశాడు. ప్రతి ఒక్కరు కూడా ఇంట్లో ఉన్న ఆవరణ శుభ్రం చేసుకోవాలని దోమలు రాకుండా జాగ్రత్త వహించాలని తెలియజేశాడు. నర్సులు ఆశ వర్కర్లు, ఆఫీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యువత స్వశక్తితో ఎదగాలి



- **కుర్మేడు ఎక్స్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన"బి విలేజ్ మల్టి రెస్టారెంట్"ను ప్రారంభించిన ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**

**చింతపల్లి అక్టోబర్ 18(మనం న్యూస్):** యువత స్వశక్తితో ఎదగాలని దేవరకొండ శాసన సభ్యులు, నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. చింతపల్లి మండలం కుర్మేడు ఎక్స్ రోడ్డు సమీపంలో ఉడుత అఖిల యాదవ్ నూతనంగా ఏర్పాటు చేసిన" బి విలేజ్ మల్టి రెస్టారెంట్‌ను రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... యువతకు అండగా ఉంటా అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,కేతావత్ బిల్య నాయక్,ముచ్చర్ల ఏడుకొండలు,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, మండల సర్పంచ్ల పోరం అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గోపిడి కిష్టారెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్ రావు,బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, మైనారిటీ అధ్యక్షులు చాంద్ పాషా, సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్,యం.పి.టి.సి కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్,బిఆర్ఎస్ నాయకులు ఉడుత అక్రం యాదవ్,పూల యాదయ్య,ఈరటి మల్లేష్, ఉజ్జయిని కిషన్ రావు,కొండల్ రావు, నాదిరి శ్రీశైలం, గుండెబోయిన శ్రీశైలం యాదవ్,ముద్దం జోగయ్య, వాంకుడావత్ బాల్ సింగ్ నాయక్, దండేటికార్ మోహాన్,పెంటమళ్ల జంగయ్య, నక్కనమోని ప్రేమలత పరమేష్ యాదవ్,సిమర్ల కృష్ణ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్‌కు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలి

- **కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంగారు నాయక్–**

**అడవిదేవులపల్లి, అక్టోబర్ 18, (మనం న్యూస్ ):** డీసీసీ అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్‌కి మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయించాలని అడవిదేవులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనయర్ నాయకులు బంగారు నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని బంగారుకుంట తండా గ్రామం లో ఏర్పాటు చేసినకాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో సీనియర్ నాయకులు బంగారు నాయక్ పాల్గొని మాట్లాడుతూడీసీసీ అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్ రాజకీయ ప్రస్థానం తండ్రి వీర్య నాయక్ క్యాస్ట్ లంబడ వృత్తి అగ్రికల్చర్ గ్రామం కేతవత్ తండా దిలావర్ పూర్ పోస్ట్ దామరచర్ల మండలం అని అన్నారు. పొలిటికల్ బ్యాగ్ గ్రౌండ్ వర్కిగ్ అస్ మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా 1998 to 2001 వరకు సేవలు అందిచారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీగా 2001లో జనరల్ సీట్ దామరచర్ల నుండీ గెలుపొందిన ఆయన ప్రజలకు మరింత చేరువ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ యంపీపీ గా ఆయన జనరల్ సీట్ లో 2006 లో గెలుపొందారాని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుండి 2006 నుండి 2011 వరకు బ్లాక్ కాంగ్రెస్ దామరచర్ల ప్రెసిడెంట్ గా పనిచేశారని మళ్ళీ తిరిగి 2014లో కాంగ్రెస్ పార్టీ జడ్పీటిసి గా గెలుపొందారని అన్నారు. 2016లో కాంగ్రెస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షుడు గా 2019 వరకు పనిచేశారుకావున తిరిగి 2019 వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు ఎన్నికైన కేతవత్ శంకర్ నాయక్ తరువాత నల్గొండ జిల్లా ప్లానింగ్ కమిటీ మెంబర్ గా కూడా చేశారుప్రస్తుత మళ్ళీ కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు గా రెండవ సారి పనిచేస్తున్నారని తెలిపారు.కేతవత్ శంకర్ నాయక్ తండ్రి వీర్య



నాయక్ కాంగ్రెస్ పార్టీ దిలవర్ పూర్ సర్పంచ్‌గా కూడా పనిచేశారని అడవిదేవులపల్లి దామరచర్ల మండల కేంద్రాల్లో కేతవత్ శంకర్ నాయక్ అంటే ప్రతి ఒక్కరికీ గుర్తున్న వ్యక్తి ఆపదలో ఉన్నామంటే సహాయం చేసే గునమున్న వ్యక్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలలో చాలా యక్టివ్‌గా వుండేవారని అన్నారు. మాజీ సిల్ పి నేత కుందూరు జానారెడ్డి కి ఆత్మీయ మిత్రుడు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు చాలా సన్నిహితుడు, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి అధ్యవర్యం నుండీరేవంత్ రెడ్డి గారి అధ్యవర్యం వరకు కాంగ్రెస్ పార్టీ ఎ పిలుపుంచిన భారీగా జన్నని కాంగ్రెస్ కార్యకర్తలను తీసుకెళ్ళే వారు. మునుగోడు ఎన్నికలు దగ్గర ఉండి వర్కింగ్ చేశారు. ఈ సారి అయినా తనకు మిర్యాలగూడ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే టికెట్ తనకు కేటాయించాలని తనకు ఎమ్మెల్యే టికెట్ వస్తుందని తాము ధీమా వ్యక్తంచేస్తున్నట్లు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధితోపాటు గిరిజన తండాలను గ్రామ పంచాయితిలుగా చేసాం

- మిర్యాలగూడ బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ నల్లమోతు భాస్కర్ రావు




**దామరచర్ల సెప్టెంబర్ 18(మనం న్యూస్):** మండలంలోని గ్రామాల సమగ్ర అభివృద్ధితోపాటు గిరిజన తండాలను గ్రామ పంచాయితిలుగా తీర్చిదిద్దిన ఘనత కే.సి.ఆర్ ప్రభుత్వానికే దక్కినది అని మిర్యాలగూడ బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రగతి యాత్రను మండలంలోని కేశవాపురం, రామోజీ తండా, లావూరి భిక్య తండా, సునావాత్ తండా తదితర గ్రామాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రగతి యాత్రను ఉద్దేశించి బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ నల్లమోతు భాస్కర్ రావు గారు మాట్లాడుతూ నియోజకవర్గంలోనే గిరిజన లంబాడా తండాలు అత్యధికంగా దామరచర్ల మండలంలో ఉన్నాయని, తండాలను గ్రామా పంచాయితులుగా అప్ గ్రేడ్ చేసి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. కేశవాపురం, రామోజీ తండా గ్రామ పంచాయితి పరిధిలో వివిధ అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ పథకాల అమలు కోసం మొత్తం 97 కోట్ల 7 లక్షల 69 వేల రూపాయలతో ప్రగతి పథంలో ఉందన్నారు, కేశవాపురం గ్రామ పంచాయితి పరిధిలో వివిధ అభివృద్ధి పనులకోసం ప్రత్యేకించి 80 కోట్ల30 లక్షల రూపాయలు ఖర్చు చేశామన్నారు. అదే విధంగా సంక్షేమ పథకాలను లబ్దిదారులకు 16 కోట్ల 70 లక్షల 63 వేల రూపాయలు అందించామని వివరించారు. లావూరి భిక్య తండా గ్రామ పంచాయితి పరిధిలో వివిధ అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ పథకాల అమలు కోసం మొత్తం 2 కోట్ల 65లక్షల 17 వేల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. లావూరి భిక్య తండా గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకోసం ప్రత్యేకించి 97 లక్షల 70 వేల రూపాయలు ఖర్చు చేశామన్నారు. అదే విధంగా సంక్షేమ పథకాలను లబ్దిదారులకు 1కోట్ల 67 లక్షల 46 వేల రూపాయలు అందించామని వివరించారు. సునావాత్ తండా గ్రామ పంచాయితి పరిధిలో వివిధ అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ పథకాల అమలు కోసం మొత్తం మొత్తం 4 కోట్ల 22 లక్షల 9వేల రూపాయలు ఖర్చు చేయడం జరిగి ందన్నారు. సునావాత్ తండా గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకోసం ప్రత్యేకించి 1 కోటి 8 లక్షల 53 వేల రూపాయలు ఖర్చు చేశామన్నారు. అదే విధంగా సంక్షేమ పథకాలను లబ్దిదారులకు 3 కోట్ల 13 లక్షల 55 వేల రూపాయలు అందించామని వివరించారు. గిరిజన తండాల సర్వతోముఖాభివృద్ది కోసం సి.యం. కే.సి.ఆర్ ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా కృషి చేయడం జరిగిందన్నారు. గత పదేళ్ళగా ఈ ప్రాంత అభివృద్దిలో తాను భాగస్వామిగా అయినందుకు సంతోషంగా ఉన్నదన్నారు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి తనకు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో డీ.సీ.ఎం.ఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బైరం బుచ్చయ్య, ఎం.పి.పి నందిని రవితేజ, జెడ్పీటీసీ ఆంగోతు లలిత హాతీరాం, వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, బి.ఆర్.ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దారగాని వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సర్పంచ్లు గుగులోతు సైదా నాయక్, మాలోతు ధస్లీ, శ్రీను నాయక్, ఎం.పి.టి.సిలు, నాయకులు సీతారాములు, లింగా నాయక్, మాలోతు శ్రీను, సాయన్న, ఆడోతు శోభన్ బాబు, మనోహర్, హాగేష్ , మాజీ సర్పంచులు , ఉపసర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, ప్రజలు పాల్గొన్నారు..

## రాయరావుపేటలో జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం



**బీబీనగర్: అక్టోబర్18, (మనం న్యూస్):** మండలంలోని రాయరావుపేట గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్థానిక సర్పంచ్ బొర్ర సంతోషారమేష్ తో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జైపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు పెంటేష్ గౌడ్, జక్కినగేష్, నరెందర్ నాయక్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, కొంతం భాస్కర్ గౌడ్, పచ్చిమట్ల వంశీగౌడ్, దర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



**వలిగొండ, అక్టోబర్ 18 (మనం న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో బుధవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల భవన నిర్మాణ దాత పైళ్ల మల్లారెడ్డి సాధన దంపతులు కళాశాలకు పెయింటింగ్ వేయించారు. దీంతో కళాశాల విద్యార్థినిలు ఆనందోత్సవంతో ఈ బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పైళ్ల మల్లారెడ్డి సాధనలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి కాంత్ కుమార్, అధ్యాపకులు విక్రమ్, బాబు, సోమశేఖర్, సుందర్, వెంకటాచారి, మురళి, విజయ్, ప్రభాకర్, స్వప్న, మృదుల, విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోల్లు వెంటనే ప్రారంభించాలి



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**వలిగొండ, అక్టోబర్ 18 (మనం న్యూస్):** ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 15 రోజులుగా రైతులు మార్కెట్లలో ధాన్యం తెచ్చి పోస్తున్న ప్రభుత్వం కొనుగోళ్లను ప్రారంభించకపోవడంతో రైతులు బయట ప్రైవేటు వ్యక్తులకు విక్రయించుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలును ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల ప్రారంభం కాకపోవడంతో రైతులు పంట సాగుచేసిన సమయంలో చేసిన అప్పుల్ని తీర్చలేక ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు ప్రారంభమవుతాయో అర్థం కాక బయట ప్రైవేటు విక్రయదారుల వద్ద తక్కువ ధరకు అమ్ముకొని మోసపోవాల్సి వస్తుందని అన్నారు. మరొకవైపు లక్ష రూపాయల లోపు పంట రుణాలు మాఫీ కాకపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోళ్లను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, సిపిఎం పట్టణ నాయకులు కవిడే కృష్ణ పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా పచ్చిపాల వేణు యాదవ్



**కోదాడ,అక్టోబర్ 18 మనం న్యూస్:** వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న పచ్చిపాల వేణు యాదవ్ బలమైన యాదవ సామాజిక వర్గంకు చెందిన వేణు యాదవ్ ను ఆ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిల కోదాడ బరిలో దింపాలని ఇప్పటికే నిర్ణయించినట్టు సమాచారం.ఈ రోజా లేదా రేపు అధికారికంగా ప్రకటన వెలువడే అవకాశాలు ఉన్నాయి అనే సమాచారం.పచ్చిపాల వేణు యాదవ్ వైఎస్ఆర్ కుటుంబానికి వీర విధేయుడుగా ఉంటూ గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉమ్మడి నల్గొండ జిల్లా విద్యార్థి విభాగం,యువజన విభాగం అధ్యక్షులుగా పనిచేస్తూ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించారు,రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తర్వాత జగన్మోహన్ రెడ్డి ఆ ప్రాంతానికి పరిమితమైనప్పటికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని కోదాడ నియోజకవర్గంలో కార్యకర్తలు కాపాడుకుంటూ వస్తున్న క్రమంలో వైఎస్ షర్మిల వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ స్థాపించిన తర్వాత పార్టీలో నియోజకవర్గ బాధ్యతలు నిర్వహిస్తూ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో మండల పార్టీ అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షుల కమిటీలను నియమించి పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేశారు

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**భువనగిరి, అక్టోబర్ 18 (మనం న్యూస్):** భువనగిరి పట్టణం 1 మరియు 15, (అర్బన్ కాలనీ) వార్డులకు చెందిన 40 మంది యువత బుధవారం బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధికి ఆకర్షితులై అర్బన్ కాలనీ వాసుల చిరకాల కోరిక అయిన వార్డుల అభివృధి మరియు రహదారి సమస్య నెరవేరడం తో రాబోయే ఎలక్షన్స్ లో ఎమ్మెల్యేగా పైల శేఖర్ రెడ్డి వెంటే ఉండి అత్యధిక మెజారిటీ తో గెలిపించుకుంటామని ఎమ్మెల్యేతో పార్టీ కండువా కప్పుకోడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, జిల్లా రైతు సమన్వయ అధ్యక్షులు కొల్పుల అమరేందర్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కుశగల్ల రాజు, జాంగీర్, కడారి వినోద్, ఇట్టబోయిన గోపాల్, నాకోటీ నగేశ్ , పట్టణ యూత్ అధ్యక్షులు పెంట నితీష్, ప్రధాన కార్యదర్శి నాగారం సూరజ్, శివ, అజయ్,రాహుల్ , ఇండ్ల శ్రీను తదతరులు పాల్గొన్నారు.

## వివోఏల పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలి



**పెద్దఅడిశర్లపల్లి:అక్టోబర్18(మనం న్యూస్)** అనునిత్యం మహిళా అభ్యుదయ కోసం పనిచేస్తున్న ఐకెపి వివో ఏ లు మహిళా సంఘాలకు అభివృద్ధి పథం లో పయనించడానికి బ్యాంకు లింకేజ్ ,శ్రీనిధి అప్పు ఇప్పించి తిరిగి రికవరీ చేయడం ప్రముఖ పాత్ర పోషిస్తున్నటువంటి వివో ఏ లకు దేవుడు వరం ఇచ్చిన పూజారి వరం ఇవ్వలేదన్నట్లుగా ఉంది వివో ఏల జీవితం రాష్ట్రంలోనే అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న వివో ఏ లకు 9 నెలల నుంచి పెండింగ్ వేతనాలు ఉండటంవల్ల దసరా పెద్ద పండుగ అయినందున వేతనాల ను వెంటనే చెల్లించాలని చెల్లించిన యెడల పూర్తిగా పని ఆపేయటానికి సిద్ధంగా ఉన్నాం అని జిల్లా అధ్యక్షుడు వెంకన్న యాదవ్ తెలియజేశారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా బత్తిని నగేష్



**వలిగొండ, అక్టోబర్ 18 (మనం న్యూస్):** వలిగొండ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పట్టణ కేంద్రానికి చెందిన బత్తిని నగేష్ గౌడ్ నియామకం అయ్యారు. యూత్ కాంగ్రెస్ పార్టీలో మొదటి నుండి కూడా చురుకుగా పనిచేస్తూ పార్టీకి సేవలందిస్తున్న ఆయన సేవలను గుర్తించి మండల అధ్యక్షుని పదవి అప్పచెప్పారు. తన పట్ల ఎంతో నమ్మకం ఉంచి ఈ పదవిని కట్టబెట్టినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడతానని నగేష్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా ముందుకు తీసుకెళ్తానని ఆయన తెలిపారు. అదేవిధంగా త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చిన అభ్యర్థి గెలుపు కోసం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామానికి వెళ్లి గెలుపు కోసం కృషి చేస్తానని నగేష్ గౌడ్ అన్నారు. ఈ నియామక పత్రాన్ని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ అందజేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎలిమినేటి సురేష్ తదితర నాయకులకు నగేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## త్రిశక్తి ఆలయంలో కొనసాగుతున్న ఉత్సవాలు



**వలిగొండ, అక్టోబర్ 18 (మనం న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలోని హరిహర త్రిశక్తి ఆలయంలో గత రెండు రోజుల నుండి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం మహంకాళి మహాలక్ష్మి మహా సరస్వతి అలంకారంలో దర్శనం ఇవ్వగా ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీలు రూ.370000 పట్టివేత



**చింతపల్లి అక్టోబర్ 18 (మనం న్యూస్):** సాగర్ హైదరాబాద్ రాష్ట్ర ప్రధాన రహదారిపై పోలీసుల విస్తృత తనిఖీల్లో నగదు స్వాధీనం చేసుకున్నారు. చింతపల్లి ఎస్సై సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో చింతపల్లి మండలం గోడకొండ్ల రిజర్వాయర్ , వింజమూరు చెక్పోస్ట్ సమీపంలో వాహనాలను బుధవారం విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో ప్రకాశం జిల్లా మల్యాద్రి వ్యక్తి నుంచి రూ.370000 డబ్బులను ఎలాంటి ఆధారాలు లేకుండా రవాణా చేస్తున్నారు. డబ్బులను స్వాధీనం చేసుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బెల్ట్ షాపులపై కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ చంద్రారెడ్డి, తులసి రామ్, స్వరూప్ సింగ్, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నోముల భగత్ అత్యధిక మెజారిటీతో గెలుపు ఖాయం

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి



**నాగార్జునసాగర్ అక్టోబర్ 18 మనం న్యూస్:** ప్రజలకు చేసినటువంటి అభివృద్ధి పథకాలే బీఆర్ఎస్ పార్టీ నోముల భగత్ అత్యధిక మెజారిటీతో గెలుపొందుతారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి ధీమా వ్యక్తం చేశారు గురువారం నాడు నందికొండ మున్సిపాలిటీ లోని ఆయన నివాస గృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ప్రజలకు అందించడంలో కెసిఆర్ ప్రభుత్వం ముందుందని అన్నారు నందికొండ మున్సిపాలిటీలో ప్రజలకు 58 59 జీవో కింద ఇళ్ల పట్టాల క్రమబద్ధీకరణ,రోడ్లు పట్టణ అభివృద్ధి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అన్నీ కూడా అన్ని వర్గాల ప్రజలకు అందిస్తుండడంతో నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్. ఈ ఎన్నికల్లో ప్రజలు అత్యధిక మెజారిటీ గెలిపిస్తారని అన్నారు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం సుమారు 150 కోట్లతో మరింత సుందరంగా ముస్తాబు కానుందని ఆయన తెలిపారు ఈ సమావేశంలో రావులపాటి లింగయ్య వెంకటయ్య స్వామి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

# సీఎం కేసీఆర్ పాలన తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష

- **దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్**



**పెద్దఅడిశర్లపల్లి:అక్టోబర్18 (మనంన్యూస్)** బుధవారం పి.ఏ.పల్లి మండల కేంద్రము లో బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బి.ఆర్.యస్ గెలుపు కోసం గ్రామ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ పార్టీ కోసం సైనికుల్లా పని చేయాలి ఆయన పిలుపునిచ్చారు దేవరకొండ ఖిల్లాపై మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయం అని ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఏం చేసిందో మన అనుభవంలో ఉంది అని ఆయన అన్నారు.దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది అని ఆయన తెలిపారు.సీఎం కేసీఆర్ గారు నిరుపేదలకు కావాల్సిన వాటిని సంక్షేమ పథకాల రూపంలో అందజేస్తుండడంతో ప్రజలంతా సుఖసంతోషాలతో వుంటున్నారు అని ఆయన అన్నారు.రైతు సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం అని అన్నారు.వ్యవసాయ రంగానికి అన్ని రకాలగా సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది అని ఆయన తెలిపారు.రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని ఆయన అన్నారు.గతంలో 200 ఉన్న పెన్షన్ ను స్వరాష్ట్రంలో 2016 చేసిన ఘనత ముఖ్యమంత్రి గారికే దక్కుతుంది అని ఆయన అన్నారు.గత పాలకులకు ఇలాంటి పథకాలు అమలు చేయాలనే సోయి కూడా లేదు అని అన్నారు.ఎలక్షన్ రాగానే సంక్రాంతికి గంగిరెద్దు వాళ్ళు వచ్చినట్టు మళ్లీ కాంగ్రెస్, బీజేపీ వాళ్ళు వస్తున్నారు అని ఆయన తెలిపారు.పేదల సంక్షేమం కొనసాగాలంటే మళ్ళీ కెసిఆర్ రావాలి అని ఆయన చెప్పారు.ప్రజల మనసులో కేసీఆర్ ఉన్నారు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్,%ూాజూ% చైర్మన్ వలపు రెడ్డి,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తోటకురి పరమేష్,యాదాద్రి ఎన్రాృ చైర్మన్ ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు 20వ తేదీ నుండి ప్రారంభించాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు**



**భువనగిరి, అక్టోబర్ 18 (మనం న్యూస్):** ధాన్యం కొనుగోళ్ళు ఈనెల 20వ తేదీ నుండి ప్రారంభించాలని, అందుకోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఏ.భాస్కర రావు అధికారులను ఆదేశించారు.బుధవారం నాడు ఆయన తన చాంబర్లో ధాన్యం కొనుగోలు కమిటీ సభ్యులతో సమావేశమై కొనుగోలు ఏర్పాట్లపై సమీక్షించారు. కొనుగోలు కేంద్రాలలో గన్ని బస్తాలు, తేమ యంత్రాలు, టెంట్లు, టార్పాలిన్లతో సిద్ధం కావాలని, మంచినీరు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలో 312 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, 3 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేయడం జరిగిందని, కొనుగోలుకు సంబంధించి అవసరాన్ని బట్టి కొనుగోలు కేంద్రాలను పెంచుకుంటూ పోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు ధాన్యం నాణ్యత ప్రమాణాలను నిర్దేశించాలని, రైతులకు సరైన అవగాహన కల్పించాలని, రవాణా ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, జిల్లా సహకార అధికారి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. అంతకు అదనపు కలెక్టర్ పోచంపల్లి, బొమ్మలరామారం మండలం జూలూరు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాంకొండల్



**బీబీనగర్: అక్టోబర్18: (మనం న్యూస్) :** మండలంలోని పడమటి సోమారం గ్రామానికి చెందిన ఆలేటి రాంకొండల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర యువజన అధ్యక్షుడు శివసేనారెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జీ పంజాల రామాంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## భారతీ సిమెంట్స్ ఆధ్వర్యంలో అన్నదానం



**బీబీనగర్, అక్టోబర్18, (మనం న్యూస్):** మండల కేంద్రంలోని పోచంపల్లి రోడ్డులో నెలకొల్పిన దుర్గామాత మండపం వద్ద బుధవారం భారతీ సిమెంట్స్ వారి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిమెంట్ మేనేజర్ సతీష్ రాజు, సేల్స్ మేనేజర్ రజనీకాంత్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోళి పింగల్ రెడ్డి, ఆర్యవైశ్య మహసభ జిల్లా అద్యక్షుడు మల్లగారి శ్రీనివాస్, సిమెంట్ మండల డీలర్, శ్రీ సాయి తేజ ట్రేడర్స్ చైర్మన్ పలుగుల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పంట రుణమాఫీకి సంబంధించిన సందేహాలు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలి



**మనం మోత్కూర్:** వేలిముద్ర విధానం ద్వారా ఆధార్ ప్రామాణికరణ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి స్వప్న అన్నారు బుధవారం మోత్కూర్ మండలం అనాజిపురం గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులకు పంట రుణమాఫీకి సంబంధించిన ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని పీఎం పథకానికి కి సంబంధించిన రైతులు ఇంకా ఆధార్ ఫోన్ నెంబర్ బ్యాంక్ అకౌంట్ కు లింక్ చేయించుకోనట్లయితే వెంటనే చేయించుకోవాలని అన్నారు ఆయిల్ ఫామ్ కు సంబంధించిన అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కోతుల బెడద ఉండదని రైతులు ఆయిల్ ఫామ్ సాగు వైపు దృష్టి సాధించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మోత్కూర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారి టి గోపీనాథ్,రైతులు పద్మ రొషిరెడ్డి కిష్టయ్య వెంకటయ్య లింగయ్య వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అవతారంలో పూజలు అందుకున్న అమ్మవారు

**త్రిపురారం అక్టోబర్ 18 మనం న్యూస్ :**దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా త్రిపురారం మండల కేంద్రంలోని శివాలయం నందు ఏర్పాటుచేసిన అమ్మవారి పూజలలో భాగంగా బుధవారం మహాలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారు పూజలు అందుకున్నారు సాయంత్రం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక సహస్రనామ కుంకుమార్చన ప్రత్యేక పూజ నిర్వహించారు కార్యక్రమంలో ఆలయ పూజారి లోకేష్ శర్మ, స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి, ఎల్లయ్య స్వామి, నగిరి వెంకన్న, సైదులు, నరసారెడ్డి తో పాటు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యువకులే బీఆర్ఎస్ పార్టీకి వెన్నెముక

- బీఆర్ఎస్ పార్టీపై యువకుల్లో ఆదరణ పెరిగింది
- డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 18 (మనం న్యూస్)** ఆలేరు నియోజకవర్గంలో యువత బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని బీఆర్ఎస్ పై యువకులకు నమ్మకం పెరిగిందని యువత బీఆర్ఎస్ పార్టీకి వెన్నెముక లాంటిదని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో భారత రాష్ట్ర సమితి ఆలేరు నియోజకవర్గ విద్యార్థి విభాగం కమిటీ ఏకగ్రీవ ఎన్నికల కమిటీ పూర్తి అయిందని గొంగిడి మహేందర్రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరులో యువతే మా బలం మా బలగం, ఆలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యువ సైన్యం రెడీ అయిందని అన్నారు. ఆలేరులో మొత్తం యువజన విభాగం సోషల్ మీడియా విభాగం విద్యార్థి విభాగం నియోజకవర్గస్థాయి కమిటీలు పూర్తి అయిన సందర్భంగా మొత్తం 2 వేల మంది యువకులు ఆలేరు నియోజకవర్గ యువ సైన్యం రెడీ అయిందని ప్రతి ఒక్కరూ ఒక సైనికుడి లాగా పని చేస్తారని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించే కార్యాచరణలో భాగ్యస్వామ్యం కావాలని అన్నారు. ఆలేరులో యువత మా బలం బలగం అని యువకులంతా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపులో ముఖ్యపాత్ర పోషించాలని ప్రతి ఒక్కరికి దిశానిర్దేశం చేశారు.

నూతన విద్యార్థి విభాగం కమిటీ ఎంపిక.....

నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులుగా రాకల రమేష్ యాదవ్ ఉపాధ్యక్షులు పల్లెకు శ్రీకాంత్ ఒగ్గు మల్లేష్ ఠాగూర్ శ్యాం కుమార్ సింగ్ పంజాల రాజు సెక్రటరీ జనరల్ బండ జహంగీర్ మిట్ట అరుణ్ గౌడ్, నాతి మల్లికార్జున్ రాసాల ఐతేష్ యాదవ్ మోత్కుపల్లి బాలకిషన్ ప్రధాన కార్యదర్శిలు దర్శనం క్రాంతి మారబోయిన భరత్ గట్టు విశాల్ సీతా మహేష్ కటకం పుట్టి రాజ్ పప్పు రమేష్ గంధ మల్ల కర్ణాకర్ బండ రాజా బాబు సూదగాని శ్రీకాంత్ బొమ్మగాని శ్రీకాంత్ ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువజన విభాగం టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆలేరులో కాంగ్రెస్ పార్టీ గల్లంతు అవుతుంది

- కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు
- డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 18 (మనం న్యూస్)** ఆలేరు నియోజకవర్గంలో గత 30 రోజులుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆలేరులో కాంగ్రెస్ పార్టీ గల్లంతు అవడం ఖాయమని కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని టెస్కాబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్.యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డి గూడెం గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు 150 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ . ఆలేరు నియోజకవర్గం మొత్తం గులాబీమయంగా మారిందని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తల చేరిక ఒక ప్రవాహంలో జరుగుతుందని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త నాయకుడు సైనికుల పనిచేయాలని అన్నారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన అందరికీ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు శ్రీను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దాసి సిద్ధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము కరుణాకర్ గవ్వల బీరు మల్లయ్య గవ్వల శ్రీకాంత్ శివరాత్రి మహేందర్ గార్లతో పాటు 150 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నాగపురి కిషన్ టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కుమ్మ సరితా శేఖర్ సర్పంచ్ ధర్మారెడ్డి గూడెం స్వర్గం నరహరి మాజీ సర్పంచ్ ధర్మారెడ్డి గూడెం బెదరబోయిన రవి మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు జంగిటి అడవయ్య చైర్మన్ బాల ఉత్పత్తి దారుల సహకార సంఘం జోగు ఐలయ్య మాజీ చైర్మన్ పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం మగ్గం మల్లయ్య మాజీ చైర్మన్ బాల ఉత్పత్తి దారుల సహకార సంఘం పాల్గొన్నారు.

# చిలుములకు కళారత్న జాతీయ పురస్కారం



**నల్గొండ -అక్టోబర్ 18(మనంన్యూస్)** నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం నక్కలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, కవి,రచయిత, ప్రభుత్వ ఉపాధ్యాయులు,పుడమి సాహితీ వేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డిని కళారత్న జాతీయ పురస్కారం వరించింది. గ్లోబల్ క్రియేటీవ్ ఆర్ట్స్ అకాడమి-అమెరికా, ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా, అంతర్జాతీయ శ్రీ శ్రీ కళా వేదిక,మహారాష్ట్ర తెలుగు అసోసియేషన్,తమిళనాడు తెలుగు అసోసియేషన్ ,పాండిచ్చేరి తెలుగు అసోసియేషన్,ఆంధ్రప్రదేశ్ తెలుగు అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో అక్టోబర్ 18 న ఢిల్లీ తెలుగు కళా దర్బార్లి పేరునా నిర్వహించిన సాహితీ సమ్మాన్ - ప్రతిభా పురస్కార్ - కళారత్న - జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో చిలుములను రూ.1011 నగదు, శాలువా, జ్ఞాపిక,ప్రశాంస పత్రంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా యస్.కె.రహమాన్ IRS ప్రధాన కమీషనర్,కస్టమ్స్ ,భారత ప్రభుత్వం,న్యూఢిల్లీ గారు మరియు దక్షణ భారత సాహితీ సంస్థల ప్రతినిధులు డా.అశోక్ కంటె,డా. గూటం స్వామి,డా.అద్దంకి రాజా యోనా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల కవులు,కళాకారులు,ఉపాధ్యాయ సంఘ నాయకులు,ఉపాధ్యాయులు బాల్ రెడ్డికి అభినందనలు శుభాకాంక్షలు తెలియచేశారు.

# పోగుట్టుకున్న ఫోన్‌ను అప్పగించిన ఎస్ఐ.నాగరాజు




**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 18 (మనం న్యూస్):** 20 జూన్ 2023 రోజున ఉప్పలపహాడ్ గ్రామస్థురాలు అయిన సైరెడ్డి రాధిక భర్త రవీందర్ రెడ్డి, తన రియల్ మీ ఫోన్ ను, పోగొట్టుకొని, పోలీస్ స్టేషన్లో ధరఖాస్తు ఇవ్వగా, సి ఈ ఐ ఆర్ అప్లికేషన్ ద్వారా, ఆ సెల్ ఫోన్ ను కనిపెట్టి, సైరెడ్డి రాధిక కు బుధవారం అప్పగించడం జరిగింది. పోయిన ఫోన్ దొరికినందుకు సదరు వ్యక్తి ఆనందం వ్యక్తం చేస్తూ, ఎస్ఐకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## జిల్లా స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షులుగా కొల్లోజు శివకుమార్



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 18 (మనం న్యూస్):** ఆత్మకూరు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొల్లోజు శివకుమార్ ను యాదాద్రి భువనగిరి జిల్లా స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. బుధవారం యాదాద్రి జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్వర్ణకార సంఘం కార్యవర్గ సమావేశం లో జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలాచారి శివకుమార్ కు నియామక పత్రం అందజేయడం జరిగింది.

## గంగన్నపాలెం గ్రామంలో బిఆర్ఎస్ నుంచి 20 మంది కాంగ్రెస్‌లో చేరిక



**నల్గొండ ,అక్టోబర్ 18( మనం న్యూస్):** తిప్పర్తి మండలం గంగన్న పాలెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం నల్గొండలోని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూపూడి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా హస్తం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాదూరి శ్రీనివాసరెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం సుధీర్, నాగేశ్వరరావులు పాల్గొన్నారు. నూతనంగా పార్టీలో చేరిన వారిలో కే. సైదులు, ఎం. రవీందర్, ఎం.సతీష్, ఎం.నరేందర్, అరుణ్, ఎం. వెంకటేష్, జి.శ్రీను, జి.మనోజ్ ఎం నాగార్జున్ ,ఎం.కిరణ్, కే. సతీష్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆఫీసును పరిశీలించిన వేముల వీరేశం



**చిట్యాల, అక్టోబర్ 18(మనం న్యూస్ ):** రానున్న ఎన్నికల దృష్ట్యా చిట్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారు. నకిరేకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం బుధవారం చిట్యాల కు విచ్చేసి కొత్తగా ఏర్పాటు చేయబోతున్న పార్టీ ఆఫీసును పరిశీలించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, శేపూరి యాదయ్య, గుడిపాటి లక్ష్మీనరసింహ, ఎద్దుల పూరి కృష్ణ, చికిలంమెట్ల సైదులు, జిట్టా బిక్షం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## గాయత్రీ దేవి గా దర్శనమిచ్చిన అమ్మవారు



**అడవిదేవులపల్లి, అక్టోబర్ 18, (మనం న్యూస్):** అడవిదేవులపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహిషాసుర మర్ధిని దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజున బుధవారం నాడు అమ్మ వారు భక్తులకు శ్రీ గాయత్రీ దేవి గా దర్శనమిచ్చారు. మొదటగా శ్రీ మహా గణపతి పూజ తదుపరి అమ్మవారికి శ్రీ సూక్త ప్రకారంగా పంచా మృత అభిషేకాలు, సహస్రనా మాలతో, భూ సూక్త, దుర్గాసూక్త పారాయణములతో భక్తులు పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు, ఆలయ అర్చకులు వెల్లటూరి రామ్మోహన్ పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో బీఆర్ఎస్ పార్టీకి జలక్

- బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ముఖ్య నాయకులు
- కాటబత్తిని, సలీం చేరికతో కాంగ్రెస్ పార్టీకి లాభం చేకూరుతుంది
- బీర్ల ఐలయ్య





**యాదగిరిగుట్ట, అక్టోబర్ 18 (మనం న్యూస్)** యాదగిరిగుట్టలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ పై నమ్మకం పెరిగిందని పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ ఆలేరు అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం యాదగిరిగుట్టలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ పట్టణ అధ్యక్షులు, ఎస్ ఎస్ వైస్ చైర్మన్ కాటబత్తిని ఆంజనేయులు పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ సలీం తో పాటు 300 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం బీర్ల ఐలయ్య మాట్లాడుతూ యాదగిరిగుట్టలో ముఖ్యమంత్రి కెసిఆర్ వందల కోట్లతో యాదాద్రి పునర్నిర్మాణం చేశారని కానీ యాదగిరిగుట్ట కొండ కింద వ్యాపారులు, ఆటో కార్మికులు, స్థానికులు ప్రజలు తీవ్ర నష్టం ఏర్పడిందని గుట్ట కింద బ్రిడ్జి నిర్మాణంతో యాదగిరిగుట్టలో తీవ్ర నష్టం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బ్రిడ్జిని తొలగించేందుకు కృషి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన కాటబత్తిని ఆంజనేయులు,సయ్యద్ సలీం మాట్లాడుతు తెలంగాణ ఉద్యమంలో ముందుండి నడిచామని పార్టీ కోసం ఎంతో కృషి చేశామని పార్టీలో ఉద్యమకారులను పార్టీ కోసం పని చేసిన నాయకులను ప్రక్కన పెట్టి నూతనంగా వచ్చిన నాయకులను ఇతర పార్టీల నుండి వచ్చిన నాయకులకు పార్టీలో పెత్తనం చెలాయిస్తున్నారని తమ గోడు ఎన్ని సార్లు చెప్పుకున్నా ఎమ్మెల్యే పట్టించుకోలేనిది లేదని యాదగిరిగుట్ట అభివృద్ధిలో భాగంగా వ్యాపారస్తులు ఆటో కార్మికులు స్థానిక ప్రజలు ఎంతో నష్టం వాటిందని దాని పూర్తిచాలనే ప్రయత్నం టిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే కనిపించలేదని సీనియర్ నాయకుల మైనటువంటి మమ్మల్ని పట్టించుకోవడంలేదని నిరాశతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని కాంగ్రెస్ పార్టీలో బీసీ నాయకుడు అయిన బీర్ల ఐలయ్యను గెలిపించి తీరుతామని ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగిరేంతవరకు గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్లపల్లి భరత్, గౌడ్ కానుగు బాలరాజు గౌడ్, బంధారపు బిక్షపతి, గుండు నరసింహ గౌడ్, గుడ్ల నరేష్, చంద్రశేఖర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

---

### కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి బీఆర్ఎస్ పార్టీలో నాయకుల్లో

## గుండెల్లో రైలు పరిగెడుతున్నాయి



- బీర్ల ఐలయ్యకు బ్రహ్మరథం పట్టిన మోటకొండూర్ ప్రజలు
- బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు 600 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 18 (మనం న్యూస్)** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు పట్టణ కేంద్రంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారం పెద్ద ఎత్తున నిర్వహించారు. మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు.డప్పు,డోల్లా,చప్పుళు ,,కళాకారుల నృత్యం లా మధ్య మోటకొండూరు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.అనంతరం మండలంలోని పలు గ్రామాల నుండి సుమారు 600 మంది బీఆర్ఎస్ బిజెపి ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ లోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనూ ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడుతుందని కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో అవినీతి అక్రమాలు చోటు చేసుకోవడంతో పాటు నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని అందుకే ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ వైపు ఇంతలా చూస్తున్నారని ఎవరు ఊహించలేరని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

---

### కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విశ్వాసం పెరిగింది:బీర్ల అనిత



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 18 (మనం న్యూస్)** కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని ఎక్కడ చూసినా ప్రజలు కాంగ్రెస్ పార్టీ పైన ఓటు వేస్తామని ప్రజలు అంటున్నారని పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని ప్రజలు అంటున్నారని ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సతీమణి వబీర్ల అనిత అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని రెండవ వార్డ్ మూడో వార్డు లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య గ సతీమణి బీర్లఅనిత గడప గడప తిరుగు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ ల గురించి ప్రతి ఒక్కరికి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రజలకు ఏ విధంగా మేలు జరుగుతుంది అనే దాని గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, బరిగె రామ్ చందర్, గుడ్ల నరేష్, గుండు నరసింహ, ఆకుల గణేష్, గుడ్ల నరేష్ కుమార్ ,సయ్యద్ మహమ్మద్ ,బూడిద మధు, మోత్కుపల్లి నవీన్ కుమార్, బరిగె రాము, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు



**మనం మోత్కూర్:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను నిర్వహించాలన్న ప్రభుత్వ ఆదేశం మేరకు మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ కళాశాలలో బుధవారం బతుకమ్మ ఉత్సవాలను కళాశాల ప్రిన్సిపాల్ జి ప్రభ జస్టిస్ ప్రారంభించారు విద్యార్థులు సాంప్రదాయపద్ధంగా బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆడారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె నరసింహ రెడ్డి, లెక్చరర్ ఏం పరశురాములు, సిహెచ్ అంజయ్య, బి వెంకట రెడ్డి, పి విజయలక్ష్మి, సిహెచ్ లింగస్వామి, కే శ్యామ్, వై నర్సిరెడ్డి, ఏ హరికృష్ణ, ఎం సుజాత, సతీష్, తదితరులు పాల్గొన్నారు

### బీర్ల ఐలయ్యకు బ్రహ్మరథం పట్టిన మోటకొండూర్ ప్రజలు



**భువనగిరి ప్రతినిధి, అక్టోబర్ 18 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు పట్టణ కేంద్రంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారం పెద్ద ఎత్తున నిర్వహించారు. మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి, డప్పు, డోల్లా, చప్పుళ్లు, కళాకారుల నృత్యం లా మధ్య మోటకొండూరు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల నుండి సుమారు 600 మంది ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ లోకి చేరారు. బీర్ల అయిలయ్య వారికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

---

## మహాలక్ష్మి రూపంలో దుర్గాదేవి

**తిరుమలగిరి అక్టోబర్ 18 మనం న్యూస్** తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రం తెలంగాణ చౌరస్తాలో ఏర్పాటుచేసిన దేవి మండపం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు బుధవారం అమ్మవారు మహాలక్ష్మి రూపంలో దర్శనం ఇచ్చారు. మహాలక్ష్మి రూపంలో ఉన్న అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నైవేద్యాలు మంగళహారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

